www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -152 మంగళవారం 2 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని
# కాపాడుకుందాం

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**53 ఏండ్లు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశా : జస్టిస్ సుదర్శన్‌రెడ్డి**



హైదరాబాద్ **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి విజయం కోసం పార్లమెంటు సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. దేశంలో రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీ ప్రయత్నిస్తోందనీ, ఇండియా కూటమి దానికి భిన్నంగా రిజర్వేషన్ల పెంపు, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్నదని తెలిపారు. ఈ విధానాల ప్రాతిపదికగానే ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. మిగతాది 2లో...

## బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

**గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు**

**బిసిబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ**



## భారత్, రష్యాలది
# బలమైన స్నేహం

**పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**

**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. మిగతాది 2లో...

## కెసిఆర్ వెనక గోతులు
# తవ్వేది ఆ ఇద్దరే



**హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధాని హరీష్ రావు**

**కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది**

**ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**

## త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...

**మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు: రాహుల్ గాంధీ**

**'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని, త్వరలో మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని వ్యాఖ్యానించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మిగతాది 2లో...

## షాంఘై సదస్సు వేళ
# స్వరం మార్చిన అమెరికా

**భారత్ అమెరికా సంబంధాలు మరింత బలోపేతం**

**అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడి**



న్యూఢిల్లీ, **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
షాంఘై సహకార సదస్సు వేళ భౌగోళిక రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటివరకు భారత్‌పై నోటికి వచ్చిన విమర్శలు చేసిన ట్రంప్ కార్యవర్గం మెల్లగా స్వరం మార్చింది. మోదీ-పుతిన్ ద్వైపాక్షిక భేటీకి కొన్ని నిమిషాల ముందు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా భారత్-అమెరికా సంబంధాలను కొనియాడారు. వీటిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకొంటున్నట్లు- ప్రకటించారుమిగతాది 2లో...

## మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం


**అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష**

**అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**



2లో.

## నాలుగేళ్ళ స్థానికత
# తప్పనిసరి



**స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు**

**9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు**

**సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు**

న్యూఢిల్లీ **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. మిగతాది 2లో...

## బీఆర్ఎస్ నుంచి
# కవిత సస్పెండ్..?

**కాళేశ్వరంపై సిబిఐ విచారణ**

**కెసిఆర్‌తో అగ్రనాయకుల మంతనాలు**

**కవిత వ్యాఖ్యలపైనా చర్చ జరిగినట్లు సమాచాం**

**సోషల్ మీడియా నుంచి కవిత పిఆర్‌వో తొలగింపు**



2లో.

# సిబిఐ కు భయపడేది లేదు

**రాహుల్ వద్దన్న సిబిఐ రేవంత్‌కు ముద్దు**

**ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**

**గోదావరి జలాలపై బాబుతో కలసి కుట్ర**

**మీడియా తో రేవంత్‌పై మండిపాటు**



హైదరాబాద్: **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ



విషయంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిపడ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజర్(సిఎం) కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగిస్తారట. మిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు-ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పరిచయ కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని ఓ హెూటల్‌లో జరిగింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమెల్సీలు సహా సీపీఐ జాతీయ నాయకులు నారాయణ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగు నేల నుంచి నీలం సంజీవరెడ్డి, పి.వి నరసింహారావు, జైపాల్‌రెడ్డి, వెంకయ్య నాయుడు వివిధ దశలు, సందర్భాల్లో క్రియాశీల పాత్ర పోషించారని సీఎం చెప్పారు. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ఉనికి ప్రశ్నార్థకమైందన్నారు. దేశంలో అత్యధిక జనాభా మాట్లాడే రెండో భాషగా తెలుగు ఉందనీ, జాతీయ రాజకీయాల్లో కూడా తెలుగువారికి అంతటి గుర్తింపు ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు వ్యక్తిని ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బలపరిచి, జాతీయ స్థాయిలో తెలుగుజాతి గౌరవం పెరిగేలా చూడాలని తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీల అధ్యక్షులు చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కే చంద్రశేఖర్‌రావు, పవన్‌కళ్యాణ్‌లను కోరారు. తెలుగు రాష్ట్రాల నుంచి 42 మంది లోక్‌సభ సభ్యులు, 18 మంది రాజ్యసభ సభ్యులు ఆత్మప్రభోదానుసారం ఓటు వేయాలని కోరారు. ఉప రాష్ట్రపతిగా ధన్‌కడ్ రాజీనామా తర్వాత దేశ పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.18 ఏండ్లకు వయోజన ఓటు హక్కుతో రాజీవ్‌గాంధీ ప్రజాస్వామ్యంలో అందరినీ భాగస్వామ్యం చేశారనీ, కానీ ఇప్పుడు ఓట్ల చోరీతో నెగ్గాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి 53 ఏండ్లుగా రాజ్యాంగానికి లోబడి వివిధ హెూదాల్లో పనిచేశారని వివరించారు. ప్రజస్వామ్య, రాజ్యాంగ హక్కులకు భంగం వాటిల్లుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అంబేద్కర్ విధానాలపై సంపూర్ణ విశ్వాసం కలిగిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి పెద్దల సభను నడిపిస్తే అది తెలుగువారికి గొప్ప గౌరవంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సమయంలో తన వంతు కర్తవ్యంగా గళమెత్తుతున్నానని తెలిపారు. 53 ఏండ్లుగా నిబద్ధతతో రాజ్యాంగ స్ఫూర్తితో పని చేశాననీ, తాను ఏ రాజకీయ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి పోటీపడుతున్నాననీ, తనకు ఓటు వేయాలని వ్యక్తిగతంగా పార్లమెంటు సభ్యులందర్నీ కోరతానని అన్నారు. ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతున్న క్లిష్ట పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులను ఉద్దేశించి జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాసిన లేఖను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్కమార్క, ఎంపీ మల్లురవి, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్‌లు విడుదల చేశారు.

# బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

### గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు -బిసిబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ

హైదరాబాద్, **సెప్టెంబర్1ప్రజావినికిడి,**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని



చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

హైదరాబాద్, **సెప్టెంబర్1ప్రజావినికిడి,**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువుకు



సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్‌డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీశ్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

(మొదటి పేజీ తరువాయి)

ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని దెబ్బతీస్తామంటే బీజేపీని అనుమతించేది లేదని అన్నారు. అందుకే ఈ యాత్రను నిర్వహించామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని అన్నారు.
మహారాష్ట్ర, కర్ణాటకలలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామని వెల్లడించారు. ఓట్ల చోరీ అంటే హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో త్వరలో హైడ్రోజన్ బాంబును పేల్చుతామని ఆయన అన్నారు.

# షాంఘై సదస్సు వేళ స్వరం మార్చిన అమెరికా

.(మొదటి పేజీ తరువాయి)

భారత్-అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అందుకొంటున్నాయి. 21వ శతాబ్దంలోనే ఓ అర్థవంత మైన సమగ్ర బంధం. ఈ నెలలో మా మిత్రత్వాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలపై దృష్టిపెడుతున్నాం. వీటిల్లో సృజనాత్మకత, వ్యాపారం నుంచి రక్షణ, ద్వైపాక్షిక అంశాలు ఉండనున్నాయి. ఇరుదేశాల ప్రజల మధ్య నెలకొన్న స్నేహమే మా సహకారానికి పునాదులుగా నిలిచి మమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. అంతేకాదు మా ఆర్థికబంధంలోని అద్భుతమైన అవకాశాలను మేము గుర్తించామని మార్కో రూబియో పేర్కొన్నారు. యురేషియాలోని కీలక శక్తులైన భారత్, చైనా, రష్యా ఒకే వేదికపై నిలిచిన వేళ మార్కో రూబియో వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఈ వ్యాఖ్యలకు కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నోటికి వచ్చినట్లు- భారత్‌పై మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని న్యూదిల్లీనే చేస్తోందన్నారు. మరోవైపు ఇప్పటికే ట్రంప్ విధించిన సుంకాలు చాలావరకు చట్ట విరుద్ధమని అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. అధ్యక్షుడు ట్రంప్ తన ఆర్థిక అధికారాలను అతిక్రమించి అధికంగా టారిఫ్‌లను పెంచినట్లు- పేర్కొంది. 7-4 తేడాతో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తులు ఈ తీర్పు వెలువరించారు. ఈ క్రమంలో రూబియో ప్రకటన నష్ట నివారణ చర్యల్లో భాగంగా చేశారా అన్న కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెండ్..?

హైదరాబాద్ **సెప్టెంబర్1ప్రజావినికిడి,**

ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ నేపథ్యంలో కవితపై బీఆర్ఎస్ ఎలాంటి చర్యలు తీసుకోబోతుంది అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే.. కవిత వ్యాఖ్యలకు బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ ట్వీట్ చేసింది. దానితో పాటు బీఆర్ఎస్ మీడియా వాట్సాప్ గ్రూప్స్ నుంచి కవిత పీఆర్వోను బీఆర్ఎస్ తొలగించింది.అయితే కవిత కామెంట్స్‌పై బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కవిత కామెంట్స్ తర్వాత ఫాంహౌస్‌లో కేసీఆర్‌తో కేటీఆర్, మధుసూదనాచారీ, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో సమావేశం సమావేశమైనట్లు సమాచారం. కవిత కామెంట్స్‌పై పార్టీ నేతలతో కేసీఆర్ చర్చిస్తోన్నట్లు తెలుస్తోంది. నేడో.. రేపో.. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు బీఆర్ఎస్ వర్గాల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి

# సిబిఐ కు భయపడేది లేదు

.(మొదటి పేజీ తరువాయి)

గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సిఎం ఏం చేస్తున్నారో..? ఇలా ఎంత బెదిరించినా.. భయపడేది లేదని.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తాం. ప్రజలపై, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్ట్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు-కునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీ-ఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ- సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటు-న్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీ-ఆర్ విరుచుకుపడ్డారు.

# మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

### అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,:**"సెప్టెంబర్1ప్రజావినికిడి,**తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 2 సెప్టెంబర్ 2025

# శిథిలమవుతున్న ఉద్యమకారుల బతుకులు

## ఇకనైనా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకోవాలి

### తెలంగాణ ఉద్యమకారుడు మహేశ్వరం నియోజకవర్గం కో కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్



**ప్రజావినికిడి,(మహేశ్వరం):** తెలంగాణ కోసం కొట్లాడి లాఠీ దెబ్బలు తిని కుటుంబాలను వదిలేసి తెలంగాణ కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులు బతుకులు శిథిలమవుతున్నాయి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు త్వరగా నెరవేర్చాలని ఉద్యమకారులకు కట్టుకోవడానికి ఇంటి స్థలం పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను ఉద్యమకారులు రోజురోజుకు దీనమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుడు కాకి నరసింహ ముదిరాజ్ తెలిపారు.

# నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరెల్లి గ్రామంలో చైన్ స్నాచింగ్...






**ప్రజావినికిడి,(నాగోల్):** గౌరెల్లి కీ చెందిన వీరమ్మ వయసు.65 సంవత్సరాలు నివాసం:గౌరిల్లి గ్రామం హయత్ నగర్ మండల్ రంగారెడ్డి జిల్లా మధ్యహ్నం సుమారు 2 గంటల సమయం లో గ్రామం లోని మీ సేవ సెంటర్ కి ఆధార్ అప్ డేట్ కోసం వెళ్లి వస్తుండగా గౌరెల్లి గ్రామం బొడ్రాయి దాటిన తర్వాత ఆమె వెనుకాలే పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆమె లోని 3 తులాల బంగారు పుస్తెలా తాడు ను లాక్కొని వెళ్లినారు.నాగోల్ పోలీస్ లు కేస్ నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది.

## ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



బాధిత కుమారుడు హరీష్ కు 2,50,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** చైతన్యపురి డివిజన్ పరిధిలోని భవాని నగర్ నందు నివాసం ఉండే తిరుమల మైతిలీ గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,50,000(రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో భారస నాయకులు సదానంద్ రెడ్డి,పల్లం శ్రీనివాస్,ఫనిష్ పాల్గొన్నారు.

# శ్రీ బాలాజీ సంతోష్ ధాబా ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**ప్రజావినికిడి,(కొత్తపేట):సెప్టెంబర్ 1,** ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ పరిధిలోని న్యూ నాగోల్ మోహన్ నగర్ లో శ్రీ బాలాజీ సంతోష్ ధాబా యజమాని సునీల్ భాటి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో సుమారు 1000 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ గణనాథుని ఆశీస్సులు,దీవెనలు భక్తులపైన ఉండాలని కోరుతున్నామన్నారు.రెండో సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు.

# సచివాలయ నగర్ పరిధిలోని సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం భవనం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం..

## కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్ భవనముకు నూతన లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, పెయింటింగ్స్ వేయించాలని సభ్యులు కార్పొరేటర్ ని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సంక్షేమ సంఘం భవనం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని సీనియర్ సిటిజన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు బసవయ్య, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సాంబశివరావు,కాలనీ మాజీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూర్మారావు,కాలనీ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీరామచంద్ర మిషన్ యోగ డా.శివప్రసాద్, సీనియర్ సిటిజన్ ఫొరం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరసరాజు, ట్రెజరర్ శివాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మూర్తి,జాయింట్ సెక్రెటరీ ధనుంజయ్ కుమార్,కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి,సత్యనారాయణ, నరసింహారెడ్డి,కృష్ణ, చంద్రశేఖర్, కాలనీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,గోపాల్, శ్రీధర్,సుధీర్ తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ,స్టాంప్స్- రిజిస్ట్రేషన్,సర్వే విభాగాలను అనుసంధానం చేసేలా ఒకే సాఫ్ట్‌వేర్

## త్వరలో 408 నక్షా గ్రామాల్లో రీసర్వే -రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..





**ప్రజావినికిడి,(హైదరాబాద్):** ప్రజలకు మరింత మెరుగైన పారదర్శక సేవలు అందించడానికి వీలుగా అవినాభావ సంబంధమున్న రెవెన్యూ,స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్,సర్వే విభాగాలను అనుసంధానం చేసేలా సాఫ్ట్ వేర్‌ను రూపొందిస్తున్నామని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్ ను జతచేయాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని భూభారతి పోర్టల్ సర్వే మ్యాప్ లింక్ చేసేలా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో సోమవారం ఈ అంశంపై రెవెన్యూ, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్, సర్వే విభాగం,ఎన్ఐసి అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ భూ భారతి పోర్టల్‌లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా పోర్టల్ నిర్వహణ మరింత సులభతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎన్ఐసి అధికారులకు సూచించారు.కొత్తగా అభివృద్ధి చేసే సాఫ్ట్‌వేర్‌లో కోర్టు కేసుల మానిటరింగ్ సిస్టమ్ ఉండేలా చూడాలన్నారు. నక్షా లేని ఐదు గ్రామాలలో రీసర్వే కొలిక్కివచ్చిన నేపథ్యంలో మిగిలిన 408 గ్రామాల్లో మరి కొద్ది రోజుల్లోనే రీసర్వేను ప్రారంభించబోతున్నామని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో భూవివాదాల పరిష్కారానికి ఈ సర్వే మార్గదర్శకంగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్,స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఎ కార్యదర్శి మంధా మకరండ్. ఎన్.ఐ.సి.ఎస్.ఐ.ఓ ప్రసాద్, విజయ్‌మోహన్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.. నేడు ప్రజావాణీకి 92 పిర్యాదులు..

### హాస్టల్స్,పాఠశాలలో వంటగది పరిశుద్ధంగా ఉండేలా చూడాలి..



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (92) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రెవెన్యూ శాఖ%-%53, ఇతర శాఖలకు%-%39, మొత్తం 92 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ, హాస్టల్స్,పాఠశాల విద్యార్థులకు అందించే ఆహారాన్ని తయారు చేసే చోటు, వంటగది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు.ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు పని చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా తయారు చేయాలని,డూప్లికేట్ ఓటర్లను తీసివేయాలని సూచించారు.ఈ నెల 6వ తేదీన నిర్వహించే గణేష్ నిమజ్జనంలో కావలసిన ఏర్పాట్లు చేయాలని,ఎలాంటి సంఘటనలు జరగకుండ చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహాశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇదే నెల 13వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్ కై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన న్యాయమూర్తులు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):ం** చిన్న చిన్న కొట్లాటలు గొడవలు వ్యక్తిగత దూషణలకు సంబంధించిన కేసులను నిరంతరం కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ ద్వారా ఆయా కక్షిదారులను రాజీపరిచి కేసులను తీసివేసే కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు కోర్టు న్యాయమూర్తులు అదనపు జిల్లా జడ్జ్ పి ఆంజనేయులు,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిలు పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో లోక్ అదాలత్ లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించే విధంగా పోలీసులు ప్రయత్నం చేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో న్యాయమూర్తులతో పాటు షాద్నగర్ పోలీస్ స్టేషన్ సీఐ విజయ్ కుమార్, ఎస్సైలు శరత్,రాంచందర్, ప్రణయ్ కుమార్,శ్రీరాములు,కేశంపేట సిఐ బి నరహరి,కొత్తూరు సీఐ నరసింహారావు, నందిగామ ఎస్ఐ యాదయ్య, చౌదరిగుడా ఎస్సై విజయ్,కొందుర్గు ఎస్సై బాలస్వామి,షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్,కోర్టు లైసెన్ ఆఫీసర్స్ జ్యోతి,కోర్టు పోలీసు సిబ్బంది సురేష్,బాలు,శివ,కుమార్,శ్రీశైలం, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో కాంగ్రెస్,బీజేపీ బంధం బయటపడింది

## తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు..

## పాల్గొన్న మాజీమంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి..ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..

## కార్పొరేషన్ మాజీ చైర్మన్లు గాదరి బాలమల్లు,మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రేవంత్ రెడ్డి,బీజేపీ బంధం మరోసారి రుజువు అయిందిఅసెంబ్లీలో హరీష్ రావు ప్రసంగాన్ని సీఎం,మంత్రులు 33 సార్లు అడ్డుకున్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ బురద చల్లుతోంది
బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ కు అవకాశం ఇచ్చి హరీష్ రావు ప్రసంగాన్ని అడ్డుకున్నారు.
37 మంది సభ్యులు ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సభ్యుడుకి అవకాశం ఇచ్చారు.80 నిమిషాలు మాట్లాడే ఛాన్స్ ఇచ్చారు.8మంది సభ్యులు ఉన్న బీజేపీ నుంచి ఇద్దరికి మాట్లాడే అవకాశం ఇచ్చారు 90 నిమిషాలు బీజేపీ ఎమ్మెల్యేలు మాట్లాడారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్టును పాల్వాయి హరీష్ చదివారు.
బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ ను తిడుతూ అసెంబ్లీలో మాట్లాడారు.రేవంత్ రెడ్డి,బండి సంజయ్ కలిసి పనిచేస్తున్నారు.రేవంత్ రెడ్డి బండి సంజయ్ కు చెప్పడంతోనే కేంద్రం ఎన్.డి.ఎస్.ఏవచ్చిందివారం రోజుల్లోనే రిపోర్టు ఇచ్చిందిమోడీ ఎన్ డి ఎస్ ఏ ను పంపి రేవంత్ రెడ్డి సీఎం కావడానికి సహాయం చేశారు.
పార్లమెంట్ ఎన్నికల్లో ఒకరికి ఒకరు సహకారం చేసుకుని కాంగ్రెస్,బీజేపీ చెరో 8 సీట్లు గెలిచారు.
ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి హడావిడిగా అసెంబ్లీ పెట్టి ఘోష్ కమీషన్ రిపోర్టు అని అంటున్నారు.రిపోర్టు సీల్డ్ కవర్ లో ఉంటుంది
పీసీసీ అధ్యక్షుడు ఘోష్ రిపోర్టుపైమాట్లాడతారు.
అసెంబ్లీ ఒక్కరోజు మాత్రమే పెట్టారు.
కాళేశ్వరం లో మేడిగడ్డ బ్యారేజీ అనేది చిన్న సమస్య
రేవంత్ రెడ్డి మీదకు మోడీ ఎన్.డి.ఎస్.ఎ ను ఎందుకు పంపడుకేసీఆర్,కాళేశ్వరం ప్రాజెక్టు మీదకు
ఎన్.డి.ఎస్.ఏ,సిబిఐ వస్తుందిబండి సంజయ్ చెప్పడంతోనే రేవంత్ రెడ్డి సిబిఐకి ఇచ్చారు.కాళేశ్వరంను సీబీఐకి ఇవ్వడం వెనుక
పెద్ద కుట్ర దాగి ఉందికేసీఆర్ ను బద్నాం చేయడం ఒక కుట్రకాళేశ్వరంపై సీబీఐ విచారణ వేయడం అంటే కాళేశ్వరంను ఎండబెట్టే కుట్ర బనకచర్ల,కావేరీ నదీ జలాల లింక్ ప్రాజెక్టును బిఆర్ఎస్ వ్యతిరేకిస్తుందిరేవంత్ రెడ్డి,మోడీ,చంద్రబాబు నాయుడు కలిసి కేసీఆర్ పై కుట్ర చేస్తున్నారు.సిబిఐ విచారణ పేరుతో పర్మినెంట్ గా మేడిగడ్డను మూసివేయాలని చూస్తున్నారు.సిబిఐ బీజేపీకి అనుబంధ సంస్థ అని రేవంత్ రెడ్డి అన్నారు.24గంటల్లో కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐకి ఎందుకు ఇచ్చారు.మోడీ,చంద్రబాబు ఇద్దరిలో ఎవరు చెప్తే రేవంత్ రెడ్డి సిబిఐకి ఇచ్చారు.రేవంత్ రెడ్డికి ఢిల్లీ నుంచి,చంద్రబాబు నుంచి ఆదేశాలు వచ్చాయిసీబీఐ విచారణ ద్వారా మోడీ,చంద్రబాబును రేవంత్ రెడ్డి సంతోషపెట్టారుచివరకు రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఒక్కటే మిగిలిందిఎస్.ఎల్.బి.సి టన్నెల్ కూలడంపై రేవంత్ రెడ్డిపై సీబీఐ విచారణ చేయాలి.పోలవరం ప్రాజెక్టు ఇప్పటివరకు పదిసార్లుకొట్టుకునిపోయింది పోలవరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ చేస్తారా..?సిబిఐ అంటే కాంగ్రెస్,బీజేపీ ఇన్వెస్టిగేషన్ గా మారింది
కర్ణాటక కాంగ్రెస్ పాలిత రాష్ట్రమే..అక్కడ సిబిఐ కి ప్రవేశం...లేదు అక్కడ రాహుల్ గాంధీ మాట అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం వింటోందిఇక్కడ కాంగ్రెస్ ముసుగులో బీజేపీ ప్రభుత్వం నడిపిస్తున్నారు. రేవంత్ రెడ్డి మోడి చెప్పినట్టు రేవంత్ ఇక్కడ నడుచుకుంటున్నారు అందుకే సీబీఐ విచారణ వేశారు.

# ఘోష్ నివేదిక తప్పుల తడక..

## ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** శాసనమండలిలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చకు పట్టుపట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలుచర్చకు అనుమతి ఇవ్వకపోవడంతో శాసనమండలి నుండి గన్ పార్క్ వరకు ర్యాలీగా వెళ్లి రిపోర్టుకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు..

# ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపీలు, సీపీఐ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నుండి దేవునిపల్లి గ్రామానికి బస్సు పునః ప్రారంభం..

## బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

## ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆయా గ్రామాల గ్రామస్తులు..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**చెంబెడు నీళ్లతో అభిషేకం చేస్తే అనుగ్రహిస్తాడు ఆ శంకరుడు..సమస్య ఉందని చెబితే వెంటనే పరిష్కరిస్తాడు ఈ వీర్లపల్లి శంకరుడు ప్రతి ఊరికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని ఎన్నోసార్లు అధికారులతో సమావేశమై ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన ప్రయత్నాలు అన్నీ మనకు తెలిసినవే అదే రకంగా సోమవారం రోజు షాద్ నగర్ నుండి దేవునిపల్లి గ్రామానికి బస్సును పునః ప్రారంభించారు. ఇంతకుముందు కరోనా సమయంలో దేవునిపల్లి గ్రామానికి అధికారులు బస్సు సౌకర్యం నిలిపివేయడంతో ఆయా గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వారందరూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సమస్య విన్నవించడంతో వెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులను సంప్రదించి దేవునిపల్లి గ్రామానికి బస్సును తిరిగి ప్రారంభింపజేశారు.ఈ బస్సు షాద్ నగర్ నుండి బయలుదేరి శ్రీరంగాపూర్,చిన్న ఎల్కిచర్ల, పుల్లప్ప గూడ,అయోధ్యపూర్ తాండ తదితర గ్రామాల గుండా దేవునిపల్లికి చేరుకుంటుందని, ప్రతిరోజు ఉదయం




సాయంత్రం రెండుసార్లు బస్సు సౌకర్యం ఉంటుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.బస్సు సౌకర్యం తిరిగి ప్రారంభం కావడం పట్ల విద్యార్థులు,ఆయా గ్రామాల ప్రజలు,రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొందుర్గు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మంగులాల్ నాయక్,పురుషోత్తం రెడ్డి,శివ,సాయిలు,నర్సింలు,అరుణ్ కుమార్,శ్రీకాంత్,సునీల్, నరసింహ,జాంగిర్, బసప్ప,రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా విజ్ఞాన్ డిగ్రీ కళాశాల గణనాధుని నిమజ్జనం..

## హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,డైరెక్టర్,కమిషనర్ సునీత రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటీలో గత అయిదు రోజులుగా విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గణనాధుడు విశేష పూజలందుకుని,సోమవారం నిమజ్జణానికి బయలుదేరారు.ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ లతో కళాశాల కరస్పాండెంట్ విశ్వనాథ్,ప్రిన్సిపల్ భవాని శంకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని బొబ్బిలి చెరువులో నిమజ్జనం కోసం తరలించారు.

# హైదరాబాద్ ని కుభేర స్థానంలో నిలిపిన నారా చంద్రబాబు నాయుడు

**ప్రజలవద్దకు సచివాలయాన్ని తెచ్చిన నాయకుడు**

**నాటి పనితీరే.. నేటి అభివృద్ధికి దిక్సూచి**

**తొలిసారి ముఖ్యమంత్రి అయి నేటికి 30 ఏళ్ళు**

**టిడిపి పోలిబ్యూరో సభ్యుడు ఒక్కని నర్సింహులు**

**రామేశ్వరం ఆలయంలో టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పరిపాలనా వ్యవస్థలో తనదైన ముద్ర వేసుకుని దేశ పరిపాలన వ్యవస్థకే దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని టిడిపి పోలిట్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కొనియాడారు. సోమవారం ఫరూక్ నగర్ మండలంలోని రామేశ్వరంలో గల రామలింగేశ్వర ఆలయంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మొదటి సారి ముఖ్యమంత్రి అయి నేటికి 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు ఆయురారోగ్యాలు సిద్ధించాలని,ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ టిడిపి నాయకులతో కలిసి మాజీ ఎమ్మెలే బక్కని నర్సింహులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి,ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అకుంటిత దీక్షతో నిరంతరం పనిచేసిన ఏపి సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరనీయమన్నారు1995 లో మొదటి సారి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి ఉమ్మడి రాష్ట్రంలో రెండు పర్యాయాలు, విభజీత రాష్ట్రంలో రెండు పర్యాయాలు ప్రజల అభిమానాన్ని చూరగొని ప్రజా నాయకుడిగా సేవలందిస్తున్న అపర చాణక్యుడు చంద్రబాబు అని కొనియాడారు. పరిపాలనపై మంచి పట్టున్న నాయకుడిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు శ్రమించే వ్యక్తిత్వం కలిగిన చంద్రబాబు పాలనకు ప్రజలు నిరంతరం అండగా నిలుస్తున్నారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి రంగంలో దూసుకుపోయే ప్రణాళికలు రచించి హైదరాబాద్ నగరాన్ని కుభేర స్థానంలో నిలిపిన గొప్ప నాయకుడన్నారు. దూరదృష్టితో అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు అందించగల ప్రపంచ మేధావి అని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు పాలనలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,సంక్షేమానికి కృషి చేశారన్నారు.



చంద్రబాబు గొప్ప పరిపాలన దక్షుడని,పాలనతో పాటుగా ప్రజల శాంతి బద్రతలను కాపాడటంతో ఆయనకు సాటి ఎవరూ రారన్నారు.ప్రజలకు, ప్రభుత్వ పాలనకు మద్య దూరం లేకుండా ఆయన ప్రవేశ పెట్టిన సంస్కరణలు భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నాడు హైదరాబాద్ ను,నేడు విభజన ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథాన నడుపుతున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు పేరుగాంచాడన్నారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన వారిలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గందం ఆనంద్,నాయకులు మద్దెల కుమార్,ఎ లక్ష్మయ్య,కందూరి అంజయ్య,ఎస్ భూపతి రెడ్డి,ఎస్ వెంకటయ్య,ఎంసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతలకుంట గ్రామ అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ప్రజావినికిడి,(చింతలకుంట):ప్రతినిధి,**
చింతలకుంట లోని గ్రామ అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అల్లాడి శ్రీనివాస్ గుప్త అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ,గత 50 ఏళ్ల నుండి ఇక్కడ వినాయకుడిని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తామని ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.దాదాపుగా మూడు వేల మందికి పైగా భక్తులు పాల్గొంటారని తెలిపారు.అయితే దీనికి ఎంతో చరిత్ర ఉందని నల్లగొండ ఎక్స్ రోడ్ నుండి చౌటుప్పల్ వరకు ఈ రహదారిలో ఎక్కడ కూడా వినాయకుడిని మండపాలు ఉండకపోతుండేనని కానీ ఈ ఒక్క గ్రామ అభ్యుదయ యువజన సంఘం ఆధ్వర్యంలో చింతలకుంటలో ఉండేదని తెలిపారు. ఆ వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. అట్లాగే గత 30 ఏళ్ల నుండి అల్లాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆయన కుటుంబ సభ్యులు బాగుండాలని కోరారు.

## శ్రీ శివ వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపంలో నాగోల్ సీఐ కు సన్మానం..



**ప్రజావినికిడి,(నాగోల్):**
శ్రీ శివ వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగోల్ సిఐ పాల్గొన్నారు.నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శిల్పారెడ్డి వెల్ఫేర్అసోసియేషన్ శ్యామల యాదగిరి అధ్యక్షులుసభ్యులు అశోక్ రాహుల్ శ్రీనివాస్ కులకర్ణి
సిహెచ్ మారుతి గౌడ్కిరణ్ గౌడ్అలాగే కాంగ్రెస్ పార్టీ నాగోల్ డివిజన్ సీనియర్ నాయకులు చెరుకు చిరంజీవి కాంగ్రెస్ పార్టీ వజ్ర ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు పి చిన్న ఎం తిలక్,మనోజ్ గౌడ్ వినోద్ఎం పద్మ పిబాలమ్మ, శ్యామల,పద్మ, శాలిని ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతన్నల కన్నెర్ర

### పీఏసీఎస్ చైర్మెన్ దిగ్బంధం

### కేశంపేట పంచాయతీ కార్యాలయం ముందు హంగామా



**ప్రజావినికిడి,(కేశంపేట):**



కేశంపేట మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం కన్నెర్ర చేశారు. సోమవారం ఉదయం కేశంపేట మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు స్లిప్పుల కోసం కేశంపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. యూరియా తక్కువగా ఉండి రైతుల అధికంగా రావడంతో అక్కడ కొద్దిసేపు గలాట ఏర్పడింది.రైతు వద్దకు చేరుకున్న పిఎసిఎస్ చైర్మన్ గంగ్ర జగదీశ్వర్ గౌడ్ ను రైతులు చుట్టుముట్టారు. మండల వ్యవసాయ అధికారి శిరీష అక్కడికి చేరుకొని యూరియా అందరికీ అందుబాటులో ఉందని ఎవరు గలాట చేయవద్దని కోరడంతో రైతులు ఆగ్రహించారు. యూరియా పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతోనే ఉదయమే క్యూలైన్ల కోసం వేచి ఉన్నామని మహిళలు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిస్థితిని గ్రహించిన మండల వ్యవసాయ అధికారి శిరీష జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్లో సమాచారం తెలియజేశారు. త్వరలోనే మండలానికి యూరియాను అందిస్తానని జిల్లా అధికారి హామీ ఇచ్చినట్టు మండల వ్యవసాయ అధికారి శిరీష రైతులకు తెలిపారు.అనంతరం స్లిప్పుల కోసం రైతులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు.

## లెక్చర్స్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఐదవరోజు వినాయకుడికి పూజలు





**ప్రజావినికిడి,(హయత్ నగర్): ప్రతినిధి,**
లెక్చర్స్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని ఐదవ రోజు ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,గత 30 ఏళ్ల నుండి ఇక్కడ వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.అయితే నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు హెూమాలు,ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, ఆట పాటలు, దాండియా ఆటలు, తంబోలా,సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.కాలనీ వాసులంతా సమిష్టిగా ఉండి ఈ వినాయక చవితి వేడుకలను విజయవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని అందులో దాదాపుగా 200 మందికి పైగా కాలనీవాసులు, భక్తులు పాల్గొంటారని అన్నారు.అయితే అన్నదాన కార్యక్రమంలో మాత్రం 5,6 వేల మంది భక్తులు, కాలనీవాసులు,ఇతర కాలనీవాసులు పాల్గొంటారని తెలియజేశారు. బాలగంగాధర్ తిలక్ వినాయక చవితిని నిర్వహించేటట్లు కృషి చేశారని దాని గురించి వివరించారు.ఆవినాయకుడి దయవల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అఖిల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,రామ్ రెడ్డి,మహేష్ గౌడ్, గిరిధర్ రెడ్డి,విష్ణు, విక్రమ్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ, జాన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శశాంక్,శేఖర్ రెడ్డి, లింగారెడ్డి,అశోక్, సాయి,రాజశేఖర్ రెడ్డి, రఘువర్ధన్,చరణ్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి,కిరణ్ రెడ్డి,శరత్ రెడ్డి,అనీష్,భరత సింహారెడ్డి, నందకిషోర్,వెంకట్, సతీష్ యాదవ్,సురేష్ రెడ్డి,ఇతర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం క్రీడలకు ప్రాధాన్యత కల్పించడంపై హర్షం వ్యక్తం

**ప్రజావినికిడి, (నాంపల్లి):**
ఒలంపిక్ పథకాలే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ,క్రీడా హబ్ ల ద్వారా క్రీడలకు ప్రాధాన్యత కల్పించాలని ఆలోచనపై ప్రభుత్వం ప్రతి పాఠశాల, కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండాలని గుర్తించినందుకు సీఎం ఆలోచనపై తెలంగాణ అన్ఎంప్లాయ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాదగోని సైదులు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సైదులు గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారుగా 4690 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో 2680 స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, 130 ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు మొత్తం 2810 ఉన్నత పాఠశాలలో మాత్రమే వ్యాయామ ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు లేనటువంటి 1870 ఉన్నత పాఠశాలలో 170 స్కూల్స్ మాత్రమే పిఈటి పోస్ట్ శాంక్షన్ కలిగి ఉన్నాయి. మిగిలిన 1700 ఉన్నత పాఠశాలలకు పిఈటి పోస్టు సాంక్షన్ లేదు. పీఈటి పోస్టు సాంక్షన్ లేనటువంటి 1700 ఉన్నత పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులను,3100




ప్రాథమికోన్నత పాఠశాలలకు పిఈటి పోస్టులను సాంక్షన్ చేసి 4970 వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రత్యేక డీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేయాలని టీయూపీఈటీఏ సంఘ పక్షాన మాదగోని సైదులు గౌడ్ అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన నిరుద్యోగ పీఈటీల ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అభయ హస్తంలో పేజి నెంబర్ 22, 36లలో స్పష్టంగా ప్రతి పాఠశాల, కళాశాల, యూనివర్సిటీలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించడం జరిగింది. ఎన్నికలలో నిరుద్యోగ పీఈటీల సంపూర్ణ మద్దతుతో గెలిచి ఇప్పుడు ఎన్నికల హామీని విస్మరించి పీఈటీలను కాంట్రాక్టు విధానంలో భర్తీ చేస్తాం అనడం సమంజసం కాదు.పిఈటి పోస్టులను కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలనుకున్న ప్రభుత్వ ఆలోచనలను మార్చుకొని ప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికలలోపే ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన రావాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే ఫిజికల్ ఎడ్యుకేషన్ నిరుద్యోగ జేఏసీ పెద్ద ఎత్తున చేపట్టబోయే నిరసన కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు చాగంటి రాజేష్, సెక్రటరీ వినోద్, ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ స్టూడెంట్స్ తరఫున నాగరాజుగౌడ్,వెంకట్, ఆంజనేయులు కాకతీయ యూనివర్సిటీ తరఫున అన్ని యూనివర్సిటీల వ్యాయామ విద్య, నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ లో విచ్చలవిడిగా కలప అక్రమ రవాణా

# పుష్ప రాజ్ లను తలపిస్తున్న కలప వ్యాపారులు..

**ఫేక్ బిల్లులతో అక్రమ ట్రాన్స్పోర్ట్ లపై అటవీ శాఖ ఉక్కుపాదం..**

**షాద్ నగర్ పరిధిలో గత కొంతకాలంగా అక్రమ కలప రవాణా చేస్తున్న పుష్పపై నిఘా..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో రెచ్చిపోతున్న పుష్ప రాజ్ లపై అటవీశాఖ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. అటవీ శాఖ అధికారులు పర్మిషన్లు లేకుండా అక్రమ కలప రవాణా చేస్తున్న వాహనాలపై గత కొద్ది రోజులుగా షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలో




జరుగుతున్న తతంగాలపై మీడియాలో వార్తలు గుప్పుముకున్నాయి. ఈ నేపథ్యంలో అటవీశాఖ అధికారులు అక్రమ కలప రవాణా దారులపై ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే సోమవారం షాద్ నగర్ నుండి హైదరాబాద్ వైపుగా వెళుతున్నటువంటి **AP09 U 8490** నెంబర్ గల లారీలో అక్రమ కలప రవాణా చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు వాహనాన్ని నందిగామ పరిధిలో ఆపి తనిఖీలు నిర్వహించగా అక్రమ రవాణా చేస్తున్నారని తెలుసుకొని వాహనాన్ని అదుపులో తీసుకున్నారు.నిత్యం నియోజకవర్గ పరిధిలో ఏదో ఒక గ్రామం నుండి కలప రవాణా కొనసాగుతూనే ఉంది. నేడు అటవీ శాఖ అధికారులు పట్టుకున్న అక్రమా రవాణా కలప లారీని సీజ్ చేయడం జరుగుతుందని అటవీశాఖ అధికారులు తెలిపారు.

## విఘ్నేశ్వరుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగాలి

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**చేగూర్,వెంకమ్మ గూడ,బుగ్గన్ గూడా,బండన్ గూడ,ఈదులపల్లిలో వినాయక పూజా,అన్నప్రసాద కార్యక్రమాలు..**

**పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,స్థానిక నాయకులు..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
విఘ్నేశ్వరుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.నందిగామ మండలం లోని చేగూర్,వెంకమ్మ గూడ,బుగ్గన్ గూడా,బండన్ గూడ,ఈదులపల్లి గ్రామాలలో వినాయక పూజా అలాగే అన్న ప్రసాద కార్యక్రమాలలో పాల్గొని గణనాథుని ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పిఎసిస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామ్మిళ్ల విట్టల్,మాజీ ఎంపిటిసి కట్న మాదవి రవీందర్,ఈదులపల్లి మాజీ సర్పంచ్ పాట్వరి శ్రవణ్,బండన్ గూడ మాజీ సర్పంచ్ జెట్ట కుమార్,బుగ్గన్ గూడ మాజీ సర్పంచ్ బండిరాజు,నాయకులు బండ మల్లేష్,బండి మల్లయ్య సమూలయ్య, శ్రీశైలం,రమేష్,జయరాం గౌడ్,గణేష్ గౌడ్,నర్సిమ గౌడ్ శ్రీహరి,శ్రవణ్ గౌడ్,నర్సిమ, శ్రీశైలం,బాల్ రాజ్, ప్రదీప్,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### పాత పెన్షన్ పోరాట సభకు

# హాజరై విజయవంతంపై ధన్యవాదాలు తెలిపిన ముజీబ్



**ప్రజా వినికిడి, (నాంపల్లి):**
తెలంగాణ టీఇజేఏసీ చైర్మన్ మారం. జగదీశ్వర్ అద్యక్షతన ఆర్టీసీ కళ్యాణమండపంలో జరిగిన పాత పెన్షన్ పోరాట సాధన సభకు హాజరై విజయవంతం చేసిన వివిధ ఉద్యోగ జేఏసీల నాయకులకు, తెలంగాణ రాష్ట్ర టీఎన్జీవోస్ఉద్యోగులకు పేరుపేరునా టీఎన్జీయూస్ కేంద్రంగా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ధన్యవాదాలు తెలియచేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ట్రాఫిక్ జామ్ లు

## పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు..





**రోడ్డు మధ్యలోకి వచ్చి వాహనాల తనిఖీలు, ఫోటోలకే పరిమితమైన పరిస్థితి..**

**రోడ్లు,ఫుట్ పాత్ కబ్జాపై కన్నెత్తి చూడని ఎస్ఐలు,ఉన్నత అధికారులు..**

**లాలాపేట అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రాఫిక్ సమస్య పట్టించుకోరా.?**

**సిబ్బంది ఫుట్ పాత్ వ్యాపారులతో కుమ్మక్కైనారా.? యదేచ్ఛగా ఫుట్ పాత్ వ్యాపారాలు..**

**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**
నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. వాహనాల తనిఖీలకు అధికారులు, ఫోటోలకు సిబ్బంది పరిమితై ట్రాఫిక్ జామ్ లను, ఫుట్ పాత్,రోడ్ల ఆక్రమణ పూర్తిగా గాలికి వదిలేసారని వాహనాదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తార్నాక, లాలాపేట్ వరకు, తార్నాక చౌరస్తా నుండి హబ్సిగూడ వరకు

ఫుట్ పాత్ ల కబ్జా జరగడంతో పాటు రోడ్లపై ఇస్తా రాజ్యాంగ వాహనాలు పార్కింగ్ చేస్తున్న అసలు పట్టించుకోవడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం కాదు కాదు బాధ్యతారాహిత్యం ఎంత తారస్థాయికి చేరిందంటే చివరికి మణికేశ్వర్ నగర్ బస్ స్టాప్ లో పండ్ల వ్యాపారం,ప్రైవేట్ వాహనాల పార్కింగ్ నిత్యం ఉంటున్నాయి దానితో ఆర్టీసీ బస్సులు వెళ్లకుండా పరిస్థితి ఉండడంతో ఆర్టీసీ వాహనాలను రోడ్లపైనే ఆపి ప్రయాణికులను దించుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు మాత్రం చూసుకుంటూ వెళుతున్నారు తప్ప వాటిపై చర్యలు తీసుకోకపోవడం వెనక నెల నెల మామూళ్లే కారణమని వాహనా దారులు ఆరోపిస్తున్నారు.ఒక బస్టాప్ లో అక్రమంగా నిర్వహిస్తున్న వాహనాలను పండ్ల బండ్లను శాశ్వతంగా తొలగించడం లేదంటే ఇక డ్యూటీ ఎంత బాగా చేస్తున్నారో ఉన్నత అధికారులకే తెలియాలి. వాహనాల తనిఖీలు చేయడం ఫోటోలు తీయడమే ప్రధాన డ్యూటీ నా.? లేకుంటే ట్రాఫిక్ సమస్యను తీర్చడం ప్రధాన డ్యూటీనా అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. అధికారులకు ఎప్పుడు ఈజీగా ఉండే పనులు తప్ప ట్రాఫిక్ తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు తొలగించాలి ట్రాఫిక్ సమస్య ఉన్న దగ్గర సరైన సిబ్బందిని నియమించాలన్న చిత్తశుద్ధి అధికారులకు లేకపోవడం బాధాకరంగా మారింది. ఇక లాలాపేట అంబేద్కర్ విగ్రహం వద్ద వాహనాలు నిత్యం జామ్ మై బ్రిడ్జి పైన లాలాపేట వైపు నిలిచిపోయి ట్రాఫిక్కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అక్కడ ట్రాఫిక్ పోలీసుని పేరుకు నియమించారు అతను అక్కడ కాలక్షేపం చేయడం తప్ప ట్రాఫిక్ ని నియంత్రించడం లేదని వాహనాదారులు మండిపడుతున్నారు. ఇక సాయంత్రం వేళలో అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంటుందని దానితో వాహనాలు బారులుగా తీరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎస్సై స్థాయి అధికారులు అసలు విధులు నిర్వహిస్తున్నారా.? కాలక్షేపం చేస్తున్నారా.? అర్థం కాని పరిస్థితి.కేవలం వాహనాల తనిఖీలలో ఎస్సైలు కనిపించడం తప్ప ట్రాఫిక్ సమస్యలను తీర్చడంలో ఎక్కడ కనిపించడం లేదని వాహనాదారులు మండిపడుతున్నారు. తార్నాక చౌరస్తాలో మాత్రం ఇరువైపులా ఫుట్ పాత్ లు కొబ్బరి బోండాల వ్యాపారాలు సంవత్సరాల కొద్ది నడుస్తున్నాయి ట్రాఫిక్ పోలీసులకు వ్యాపారస్తులకు మంచి ఆర్థిక లావాదేవీలు ఉండడంవల్లే వాళ్ళని ఒక్కరోజు కూడా తొలగించిన పాపాన పోలేదు.అయిన నెలల కావలసిన ది అధికారులకు వస్తుంటే ఎందుకు తొలగిస్తారని పోలీస్ శాఖలో అవినీతి లంచాలు లేవని ఉన్నతాధికారులు చెప్పడం తప్ప వాస్తవం లేదని ఎందుకంటే ఫుట్ పాత్ వ్యాపారుల నుండి వసూలు చేయకుంటే వాటిని తొలగించే వారని వాటిని తొలగించడం లేదంటే అధికారులకు కావలసిన మామూళ్లు వస్తున్నాయని వాహనాదారులు ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనా నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ల, నిర్లక్ష్యంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జఠిలమవుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు వాహనాల తనిఖీలు ఫోటోలు తీయడం మే ప్రధాన డ్యూటీ గా కాకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, చౌరస్తాల వద్ద ట్రాఫిక్ పోలీసులను నియమించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యతను మరొకసారి గుర్తు చేసుకుని ప్రజల సమస్యలు తీరుస్తారని ఆశిద్దాం.

## బతుకమ్మకు అంతర్జాతీయగుర్తింపు

### పోస్టర్ విడుదల చేసిన మంత్రులు




హైదరాబాద్, **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
బతుకమ్మ పండుగను అంతర్జాతీయస్థాలిలో గుర్తింపు దక్కేలా, గిన్నిస్ రికార్డు చోటుచేసుకునేలా గొప్ప కార్నివాల్గా నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బతుకమ్మకు జాతీయస్థాయి ప్రచారం కోసం కొన్ని విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నాం అని మంత్రి జూపల్లి తెలిపారు. ఈనెల 21 నుంచి 30 వరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 21న వేయిస్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గిన్నిస్ బుక్ రికార్డ్స్ సాధించే లక్ష్యంతో ఈనెల 29న ఎల్బీస్టేడియంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తాం అన్నారు పీపుల్స్ ప్లాజాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తాం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో విద్యార్థులంతా పాల్గొనేలా వేడుకలుంటాయి. బతుకమ్మ వేడుకల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రచారం కల్పిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ పండుగ గురించి, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి దేశవిదేశాలకు తెలిసేలా చేస్తామన్నారు. పర్యాటకశాఖ, మహిళలను భాగస్వామ్యం చేస్తూ వేడుకలు నిర్వహిస్తామని చెప్పారు. ఈసందర్భంగా పోస్టర్ను విడుదల చేశారు. అలాగే పండగ నిర్వహణకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

## వరదల్లో మరణించిన వారి కుటుంబాలకు బాసట

### ఐదు లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయం

హైదరాబాద్:**సెప్టెంబర్1ప్రజావినికిడి,**ఇటీవలి వరదల కారణంగా చనిపోయిన కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించింది.వరదల వల్ల చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలి. జంతువులు చనిపోతే రైతులకు పరిహారం అందజేయాలని అధికారులకు సీఎం రేవంత్రెడ్డి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని, భారీ వర్షాల వల్ల చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్రెడ్డిఆదేశించారు. సోమవారం కలెక్టర్లతో వరదల ప్రభావంపై సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా ఈ ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాల్లోనే నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. విపత్తు నిర్వహణపై సమగ్ర నివేదికను కేంద్రానికి పంపాలి. వరదల సమయంలో ఎస్డీఆర్ఎఫ్ బాగా పనిచేసింది. ఎన్డీఆర్ఎఫ్తో పనిలేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలి. రాష్ట్రంలో చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలి. హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను నోటిఫై చేయాలని అన్నారు.

## హరీష్ను సమర్థిస్తూ కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్ **సెప్టెంబర్1ప్రజావినికిడి,**ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్లో ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కవితకు బిగ్ షాక్ ఇచ్చారు. కవితకు కౌంటర్ ఇస్తూ.. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ట్వీట్ను కేటీఆర్ ట్వీట్ చేశారు. డైనమిక్ లీడర్ హరీష్రావు ఇచ్చిన మాస్టర్ క్లాస్ అంటూ.. పేర్కొన్నారు. నీటిపారుదల గురించి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలకు.. కేసీఆర్ ప్రియశిష్యుడు హరీష్ ఇచ్చిన పాఠం ఇది అంటూ.. ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కవిత చేసిన కామెంట్స్పై బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే.. మాజీ సీఎం కేసీఆర్ కేటీఆర్, మధుసూదనాచారీ, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో సమావేశం అయ్యారు. దానితో పాటు– బీఆర్ఎస్ మీడియా వాట్సాప్ గ్రూప్స్ నుంచి కవిత పీఆర్వోను బీఆర్ఎస్ తొలగించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు– వార్తలు బీఆర్ఎస్ శ్రేణుల్లో నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొత్త పార్టీకి కవిత రిజిస్ట్రేషన్ కూడా చేయించినట్లు– వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ మేరకు బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కాగానే కవిత కొత్త పార్టీని ప్రకటించే అవకాశం ఉన్నట్లు– సమాచారం. అయితే.. రేపు కవితపై బీఆర్ఎస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందా అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

**మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు**

**మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ**

**కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**





హైదరాబాద్, **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు– విడుదల చేశామని డిప్యూటీ– సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ– సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷–లాంట్ లు ఏర్పాటు– చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ–శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు– వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు– తెలిపారు. హై–టె–క్ సిటీ– పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ– సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు– ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ–పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు– తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. ?కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు– సాయికుమార్, ఊ÷ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘోష్ కమిషన్ నివేదికపై చర్యలేంటీ?

**రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరిన హైకోర్టు**

**చర్యలు తెలుసుకోకుండా ఉత్తర్వుల జారీకి నిరాకరణ**

**విచారణ నేటికి వాయిదా**



హైదరాబాద్: **సెప్టెంబర్1ప్రజావినికిడి,**
కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లనుందో చెప్పాలని హైకోర్టు వివరణ కోరింది. నివేదికపై చర్యలు తీసుకోవాలనే నిర్ణయం తీసుకున్నారా లేక తీసుకుంటారా, ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదా.. ఏదో ఒకటి స్పష్టం చేయాలంది. మంగళవారం జరిగే విచారణ సమయంలో చెప్పాలని ఆదేశించింది. అప్పటి వరకు కమిషన్ నివేదికపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేసీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీష్ రావు తరఫు లాయర్లు చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. అసెంబ్లీలో కమిషన్ రిపోర్టు ప్రవేశపెట్టాక చర్చ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా స్టే ఆదేశాలు ఇవ్వాలంటూ వారిద్దరూ మధ్యంతర పిటిషన్లు దాఖలు చేశారు. వీటిని చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి ఎం మొహియుద్దీన్ల ధర్మాసనం ఎదుట వారిద్దరి తరఫున సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్లు ఆర్యమ సుందరం, దామా శేషాద్రినాయుడు వాదించారు. పిటిషన్ గురించి అత్యవసరంగా విచారణ చేయాలని కోరారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ అర్ధరాత్రి వరకూ జరిగిందన్నారు. నివేదికపై చర్యల గురించి అసెంబ్లీ తీర్మానం చేయకుండానే ముగించిందన్నారు. అయితే, ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు నిర్ణయం తీసుకుంటున్నట్టు సీఎం రేవంత్రెడ్డి అసెంబ్లీలోనే ప్రకటించారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సోమవారం మధ్యాహ్నం విచారణ చేపట్టాలని కోరారు. పోలీసు చట్టం సెక్షన్ 62 కింద దర్యాప్త నిమిత్తం ప్రభుత్వం జీవో చేసేలోగానే విచారణ పూర్తి చేసి స్టే ఇవ్వాలని కోరారు. జీవో వచ్చాక పిటిషన్లు దాఖలు చేసి చేస్తున్న న్యాయపోరాటానికి ఫలితం ఉండదన్నారు.
అసెంబ్లీలో చర్చిస్తామని ప్రభుత్వం చెప్పిందనీ, చర్యలు తీసుకోబోమని కూడా ప్రభుత్వం హామీ ఇచ్చిందనడానికి భిన్నంగా చర్యలు ఉన్నాయన్నారు. దీనిపై హైకోర్టు ఆందోళన కనబడుతోందని వ్యాఖ్య చేసింది. దీనిపై అడ్వకేట్లు స్పందిస్తూ, ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇవ్వాలనుకుంటే ఇవ్వొచ్చనీ, ఇవ్వకపోయినా నివేదికపై చర్యలుంటాయని సీఎం అసెంబ్లీలోనే ప్రకటించారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపరులను వదిలిపెట్టబోమని కూడా హెచ్చరించారని చెప్పారు. విచారణను ఒకటి రెండు రోజులు వాయిదా వేయాలని ప్రభుత్వ న్యాయవాది కోరడంపై స్పందిస్తూ, అప్పటి వరకు స్టే ఇవ్వాలని వారు కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వ వివరణ వచ్చాక పరిశీలిస్తామని ప్రకటించింది. విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## డివిలియర్స్ టాప్ 5 లిస్ట్‌లో

# విరాట్‌కు నో ప్లేస్


సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్- టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్‌లో బెస్ట్ ఫ్రెండ్స్. ఈ ఇద్దరూ అనేక సంవత్సరాలు ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి కలిసే ఆడారు. వ్యక్తిగతంగానూ ఏబీడీ- విరాట్‌కు మంచి అనుబంధం ఉంది. బహిరంగంగా ఏబీడి ఇప్పటికే అనేకసార్లు విరాట్ ప్రపంచంలో అత్యుత్తమ క్రికెటర్ అని కొనియాడాడు. కానీ తాజాగా తన టాప్ 5 బెస్ట్ క్రికెటర్ల లిస్ట్‌లో మాత్రం విరాట్‌కు స్థానం కల్పించలేదు. తాను చూసిన అత్యుత్తమ క్రికెటర్లలో విరాట్ పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం. మరి ఏబీడి చెప్పిన బెస్ట్ క్రికెటర్లు ఎవరంటే ఏబీ డివిలియర్స్ అంతర్జాతీయ క్రికెట్‌లో 14ఏళ్లపాటు ఆడాడు. తన కెరీర్‌లో అనేకమంది లెజెండ్స్‌తో కలిసి ఆడాడు. అయితే ఏబీడి రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో తన టాప్- 5 క్రికెటర్ల గురించి చెప్పాడు. ఈ జాబితాలో సౌతాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కలీస్, ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ ఆండ్రూ ఫ్లింటాఫ్, ఆసీస్ స్టార్ షేన్ వార్న్, క్రికెట్ గాడ్ సచిన్ తెందూల్కర్, మహ్మద్ ఆసిఫ్ పేర్లు చెప్పారు.అయితే విరాట్ కోహ్లీ పేరు లేకుండా డివిలియర్స్ తన టాప్- 5 ప్లేయర్ల లిస్ట్ చెప్పేశాడు. ఈ లిస్ట్‌లో విరాట్ కోహ్లీకి అతడు స్థానం కల్పించని విషయాన్ని మర్చిపోయాడు. ఈ విషయాన్ని తర్వాత ఆదిల్ రషీద్ గుర్తు చేయడంతో ఏబీ డివిలియర్స్ సారీ చెప్పాడు'జాక్వెస్ కలీస్, ఆండ్రూ ఫ్లింటాఫ్, మహ్మద్ ఆసిఫ్, షేన్ వార్న్, సచిన్ తెందూల్కర్. ముఖ్యంగా తెందూల్కర్ బ్యాటింగ్ చూడ్డానికి చాలా అద్భుతంగా ఉంటుంది. జాక్వెస్ కలీస్ బెస్ట్ ఆల్‌రౌండర్. మహ్మద్ ఆసీఫ్ మంచి పేసర్. అలాగే షేన్‌వార్న్ బౌలింగ్ ఆడటాన్ని నేను బాగా ఆస్వాదిస్తాను. అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడు కూడా ఇబ్బంది పడలేదు. ఆండ్రూ ఫ్లింటాఫ్ గొప్ప ఆటగాడు. అతడు ఎడ్జ్‌బాస్టన్‌లో కలీస్‌కు వేసిన యార్కర్ గ్రేట్. అది నేను చూసిన బంతుల్లో దీ బెస్ట్" అని డివిలియర్స్ అన్నాడు.ఇటీవల ముగిసిన 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో డివిలియర్స్, సౌతాఫ్రికా విజేతగా నిలవడంలో కీలకంగా వ్యవహరించాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఏకంగా సెంచరీతో రఫ్ఫాడించాడు. కేవలం 60 బంతుల్లోనే 120 పరుగులు చేశాడు. ఈ టోర్నీలోనే డివిలియర్స్ మూడో సెంచరీ కావడం గమనార్హం. ఫైనల్‌లో 196 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 16.5 ఓవర్లలో 9 వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది.ఈ ఈవెంట్‌లో డివిలియర్స్ అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు.



## 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన

# బాక్సింగ్ మ్యాచ్

### 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్



క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్‌గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్‌లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్ మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్‌లో బాక్సింగ్ రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు.ఈ గేమ్‌లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు.1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్‌లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్ పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హోరాహోరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్‌ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు.జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు.ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్‌గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.



## ఫిట్‌నెస్ టెస్టు పాసైన

# రోహిత్ శర్మ

టీమ్‌ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ ఫిట్‌నెస్ టెస్టు క్లియర్ చేశారు. %దీజజ×% బెంగళూరు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తాజాగా నిర్వహించిన ప్రీ-సీజన్ ఫిట్‌నెస్ టెస్టులో రోహిత్, గిల్ పాసయ్యారు. ఈ ఇద్దరితోపాటు యశస్వీ జైస్వాల్, మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ కూడా ఫిట్ నెస్ టెస్టులో పాసైనట్లు తెలుస్తోంది. ఈ ఫిట్‌నెస్ టెస్టింగ్‌లో యోయో టెస్టుతోపాటు %ఐశూ% స్కాన్ ఫిట్‌నెస్ కూడా పాసయ్యారు. యోయో ఫిట్‌నెస్ కోసం కాగా, %ఐశూ% స్కాన్ ఎముకల బలాన్ని పరీక్షిస్తుంది. యోయో సమయంలోనే ఈ పరీక్ష కూడా కంప్లీట్ అయ్యింది.దీంతో ఈ ప్లేయర్లకు 2025 ఆసియా కప్ టోర్నమెంట్‌కు లైన్ క్లియర్ అయ్యింది. రోహిత్, శార్దుల్ ఠాకూర్ మినహా, మిగిలిన ఆటగాళ్లు త్వరలోనే ఆసియా కప్ కోసం దుబాయ్‌కు ప్రయాణం కానున్నారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 09న ప్రారంభం కానుంది. ఇక రోహిత్ టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన కారణంగా అతడు మరికొద్ది రోజులు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌లోనే ఉండనున్నాడు. అయితే, జ్వరం కారణంగా శుభ్‌మన్ గిల్ ఇటీవల దులీప్ ట్రోఫీ నుంచి వైదొలిగాడు. జ్వరం కారణంగా టోర్నీ ప్రారంభానికి ముందే దూరమయ్యాడు. దీంతో గిల్‌కు ఫిట్‌నెస్ పరీక్ష క్లియర్ చేయడం కీలకం అయ్యింది. ఈ క్రమంలోనే తాజాగా ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ టెస్టు క్లియర్ అవ్వడంతో గిల్ ఆసియా కప్‌లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో గిల్ వైస్ కెప్టెన్ హోదాలో బరిలోకి దిగనున్నాడు.ఇక జైస్వాల్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నీలో స్టాండ్ బై ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. వీళ్లు దుబాయ్‌కు వెళ్లనున్నారు. ఇక దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్‌తో సెప్టెంబర్ 4న జరగనున్న సెమీఫైనల్లో ఠాకూర్ వెస్ట్ జోన్‌కు నాయకత్వం వహించనున్నాడు్న.మరోవైపు రోహిత్ శర్మ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పడంతో వన్డేల్లోనే ఆడనున్నాడు. ఈ క్రమంలో భారత్ ఆక్టోబర్ లో ఆసీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో టీమ్‌ఇండియా మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ బరిలోకి దిగే అవకాశం ఉంది.ఆసియా కప్‌లో పాల్గొనే భారత జట్టు : సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, రింకూ సింగ్

# భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయం



ఐసీసీ మేజర్ టోర్నీల్లో ఒకటైన ఆసియా కప్ ఈ సెప్టెంబర్ 9న ప్రారంభం అవుతుంది. మొదటి మ్యాచ్ ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరుగుతుంది. టీమిండియా తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న షెడ్యూల్ చేశారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తమ తొలి మ్యాచ్‌లో పటిష్ట భారత జట్టును ఢీకొట్టనుంది. గ్రూప్ ఎలో భారత జట్టుతో పాటు పాకిస్తాన్, ఒమన్, యుఎఈ ఉన్నాయి. ఈసారి 8 జట్లు ఉండటంతో ఆసియా కప్ లో మ్యాచ్‌ల సంఖ్య పెరిగింది. అయితే పాక్ నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ భారత్ ఆసియా కప్ 2025 గెలవడం దాదాపు ఖాయమని భావించడానికి 3 కారణాలు ఉన్నాయి. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గౌతమ్ గంభీర్ టీమిండియా హెడ్ కోచ్ అయ్యాడు. గంభీర్ కోచ్‌గా వన్డేలు, టెస్టులు ఎలాగులున్నా టీ20ల్లో మాత్రం టీమిండియా రఫాండించేస్తుంది. ప్రత్యర్థి ఎవరు అని చూడకుండా వరుస విజయాలు అందుకుంది. ఒక యువ టీ20 జట్టును గంభీర్ తయారు చేస్తున్నాడు. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. టీ20 ప్రపంచ కప్ తర్వాత, భారత క్రికెట్ జట్టు వరుసగా 5 టీ20 సిరీస్‌లను సాధించింది. 2024లో జింబాబ్వే పర్యటన నుంచి ఇప్పటివరకు భారత్ కేవలం 3 మ్యాచ్‌లలో మాత్రమే ఓడిపోయింది. ఈ రికార్డులే ఏడాది నుంచి పొట్టి ఫార్మాట్లో భారత్‌కు తిరుగులేదని నిరూపిస్తున్నాయి. టీ20 ర్యాంకింగ్‌లో భారత్ ప్రస్తుతం నంబర్-1 స్థానంలో ఉంది. గత ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచింది. మరోవైపు ఆసియా కప్ డిఫెండింగ్ ఛాంపియన్ భారత్. జట్టులో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఉన్నాడు. టీ20లలో ఆసియా కప్ నంబర్-1 బౌలర్ అతడు. అదే సమయంలో, బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, తిలక్ వర్మ టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. హార్దిక్ పాండ్యా ప్రపంచ నంబర్ వన్ టీ20 ఆల్ రౌండర్. జట్టులో సగానికి పైగా టీ20 స్పెషలిస్టులు, వరల్డ్ లో టాప్ 5 ర్యాంకుల్లో ఉన్న ఆటగాళ్లు ఉంటే భారత్ ఆసియా కప్ గెలిచే అవకాశాలు చాలా ఎక్కువ.శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్ వంటి టాప్ ఆటగాళ్లను ఎంపిక చేయకపోయినా ప్రపంచంలోని టాప్ ప్లేయింగ్ 11 భారత్ వద్ద ఉంది. శుభ్‌మన్ గిల్ ఏడాది తరువాత జట్టులోకి వచ్చాడు. గిల్, అభిషేక్ శర్మ రైట్ లెఫ్ట్ కాంబినేషన్ ఓపెనింగ్ చేస్తే, ఆ తర్వాత తిలక్ వర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వంటి హిట్టర్స్ ఉన్నారు. హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ లాంటి ఆల్ రౌండర్లు ఉన్నారు. బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా కీలకం కానున్నాడు. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా వంటి టాలెంటెడ్ ప్లేయర్లు ఉన్నారు. వారితో పాటు స్పిన్ విభాగంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఉన్నారు. ఈ ఇద్దరూ ఏ క్షణంలోనైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలరు. ఈ ఆటగాళ్లతో బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్ తయారు చేయవచ్చు. ఆసియా కప్ లాంటి టోర్నీలో భారత్ ఎప్పటికీ టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంది.

# లలిత్ మోదీపై హర్భజన్ సింగ్ ఫైర్!



ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 18 ఏళ్ల క్రితం జరిగిన ఘటనను మళ్లీ ఎందుకు గుర్తు చేస్తున్నారని ప్రశ్నించాడు. దీని వెనుక స్వార్థపూరిత ఉద్దేశం ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ అరంగేట్ర సీజన్(2008)లో మాజీ పేసర్ శ్రీశాంత్, హర్భజన్ సింగ్ మధ్య చోటు చేసుకున్న చెంపదెబ్బ ఘటనకు సంబంధించిన వీడియోను లలిత్ మోదీ తాజాగా విడుదల చేశాడు.ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న లలిత్ మోదీ.. 18 ఏళ్ల సీక్రెట్‌గా ఉన్న వీడియోను బయటపెట్టాడు. ఐపీఎల్ టోర్నీ భవిష్యత్తు నేపథ్యంలో ఈ వీడియోను బయటకు రాకుండా చేయాలని అప్పట్లో నిర్ణయించారు. కానీ లలిత్ మోదీ తాజాగా వెలుగులోకి తేవడంతో ఈ వీడియో వైరల్‌గా మారింది. శ్రీశాంత్ చెంపపై హర్భజన్ సింగ్ కొట్టడం ఈ వీడియోలో స్పష్టంగా కనిపించింది.తాజాగా ఈ వీడియోపై స్పందించిన హర్భజన్ సింగ్.. మరిచిపోయిన ఘటనను మళ్లీ గుర్తు చేయాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించాడు. 'ఈ వీడియో లీకైన విధానం తప్పు. ఇలా చేయాల్సింది కాదు. దీని వెనుక వారి స్వార్థపూరిత ఉద్దేశం ఉంది. 18 ఏళ్ల క్రితం జరిగిన ఆ ఘటనను అంతా మర్చిపోయారు. కానీ మళ్ళీ గుర్తు చేసే ప్రయత్నం చేశారు. ఆ ఘటన గురించి తలుచుకుంటే నాకు బాధగా ఉంటుంది. ఆటగాళ్లు భావోద్వేగాలకు గురవ్వడం సహజం. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అయితే ఆ రోజు నేను అలా ప్రవర్తించాల్సింది కాదు. ఇప్పటికీ ఆ ఘటన పట్ల నేను సిగ్గుపడుతున్నాను. నేను ఘోర తప్పిదం చేశాను. మనుషులన్నప్పుడు తప్పులు చేయడం సహజం. అందులో నేను ఒకటి చేశాను. ఇలాంటి పొరపాట్లు మళ్లీ చేయకుండా చూసుకోవాలని ఆ గణేశుడిని కోరుకున్నాను.'అని హర్భజన్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

# భారత క్రికెట్‌కు రూ. 7 వేల కోట్ల నష్టం!

### ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో నష్టాలబాట

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుతో భారత క్రికెట్‌కు భారీ నష్టం వాటిల్లనుంది. దాదాపు రూ. 7 వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోనుంది. ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు కారణంగా ఫాంటసీ స్పోర్ట్స్ సంస్థలు, ఆన్‌లైన్ మనీ-బేస్డ్ గేమ్ యాప్స్ పూర్తిగా తమ కార్యకలపాలను నిలిపేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆన్‌లైన్ గేమింగ్ సంస్థల నుంచే భారత క్రికెట్‌కు భారీగా ప్రకటనలు వచ్చాయి. కానీ తాజా బిల్లు కారణంగా ఆ ఆదాయాన్ని పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ బిల్లు కారణంగా బ్రాడ్‌కాస్టర్లు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్ తీవ్రంగా దెబ్బతింటాయని అడ్వర్టైజింగ్ రంగం నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బిల్లు కారణంగా ఈ రంగమే అతిపెద్ద సవాల్ ఎదుర్కొనుందని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ బిల్లు కారణంగా టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా ఉన్న డ్రీమ్ 11 బీసీసీఐతో ఉన్న రూ. 358 కోట్ల ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఐపీఎల్‌కు స్పాన్సర్‌షిప్ చేస్తున్న మై 11 సర్కిల్‌తో కుదిరిన రూ. 625 కోట్ల ఒప్పందం కూడా రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి.డ్రీమ్ 11 నిష్క్రమణతో టీమిండియా జెర్సీ స్పాన్సర్ లేకుండా ఆసియా కప్ 2025 ఆడనుంది. కొత్త స్పాన్సర్ కోసం అన్వేషణ ప్రారంభించిన బీసీసీఐ.. 2025-28 కాలానికి రూ. 452 కోట్లు రాబట్టాలనే లక్ష్యంతో ఉంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






## 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి సరికొత్త పోస్టర్ విడుదల

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పుట్టినరోజు (సెప్టెంబరు 2) సందర్భంగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ ప్రత్యేక పోస్టర్‌తో పాటు తన అభిమాన హీరోకు సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కల్యాణ్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ హరీశ్ శంకర్ ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు.. నా సోదరుడు, నా స్ఫూర్తి, నా హీరో.. ఒకే ఒక్క పవర్ స్టార్ పవన్ కల్యాణ్" అంటూ ట్వీట్ చేశారు. దీనికి జతగా విడుదల చేసిన కొత్త పోస్టర్‌కు, "ఆయన్ను నేను ఇలా చూడాలనుకుంటున్నాను.. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నా" అని క్యాప్షన్ జోడించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.
'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. తాజా పోస్టర్‌లో పవన్ కల్యాణ్ లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉండటంతో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. పుట్టినరోజున అభిమాన హీరో సినిమా నుంచి వచ్చిన ఈ అప్‌డేట్‌తో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

# గామా పురస్కారాలు... బెస్ట్ యాక్టర్ గా అల్లు అర్జున్

## దుబాయ్‌లో గామా అవార్డ్స్ 2025 ఘనంగా నిర్వహణ

### "పుష్ప 2" సినిమాకు నాలుగు ప్రధాన విభాగాల్లో అవార్డులు

### ఉత్తమ దర్శకుడుగా సుకుమార్ కు అవార్డు



టాలీవుడ్‌కు ప్రత్యేక గౌరవాన్ని తెచ్చే గామా 2025 వేడుక ఈ సంవత్సరం ఎంతో ఘనంగా జరిగింది. కెయిన్ ఫ్రా ప్రాపర్టీస్ అండ్ వైభవ్ జ్యువెలర్స్ సమర్పణలో దుబాయిలోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో ఈ 5వ ఎడిషన్ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అనేకమంది ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు.ఈ సంవత్సరం గామా అవార్డ్స్‌లో "పుష్ప 2: ది రూల్" సినిమా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రం ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సంగీత దర్శకుడు సహా నాలుగు ప్రధాన అవార్డులను సొంతం చేసుకుంది.
"పుష్ప 2"లో తన అద్భుత నటనకుగాను అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. దర్శకుడు సుకుమార్ ఉత్తమ దర్శకుడిగా అవార్డును అందుకున్నారు. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినందుకు ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డును పొందారు.

**గామా అవార్డు గ్రహీతలు:**
గామా ఉత్తమ చిత్రం 2024 పుష్ప 2 ది రూల్ (మైత్రీ మూవీ మేకర్స్, యలమంచిలి రవి, నవీన్ యెర్నేని)
ఉత్తమ నటుడు అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి మీనాక్షి చౌదరి (లక్కీ భాస్కర్)
ఉత్తమ దర్శకుడు సుకుమార్ (పుష్ప 2)
ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప 2)
ఉత్తమ నిర్మాతలు అశ్వినీ దత్, ప్రియాంక దత్, స్వప్న దత్ (కల్కి 2898%ాఋ)

**సంగీత విభాగాల్లో గెలుచుకున్న వారు:**
నేపథ్య గాయకుడు (పురుషులు) అనురాగ్ కులకర్ణి (గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి)
నేపథ్య గాయని (మహిళలు) మంగ్లీ (ఫ్యామిలీ స్టార్)
గీత రచయిత రామజోగయ్య శాస్త్రి (దేవర)

**ప్రత్యేక పురస్కారాలు:**
జీవిత సాఫల్య పురస్కారం అశ్వినీ దత్
గ్లోబల్ కమెడియన్ అవార్డు బ్రహ్మానందం
ఫ్యాన్స్ ఫేవరెట్ స్టార్ ఊర్వశీ రౌటెలా
ప్రామిసింగ్ యాక్టర్ సత్యదేవ్ (జీబ్రా)


**రైజింగ్ టాలెంట్ గుర్తింపు:**
ఉత్తమ డెబ్యూ దర్శకుడు యదు వంశీ (కమిటీ కుర్రాళ్ళు)
ఉత్తమ డెబ్యూ నటి (ఫిమేల్) నయన్ సారిక (ఆయ్, క)
ప్రామిసింగ్ యంగ్ యాక్టర్స్ రోషన్, శ్రీదేవి, మానస వారణాశి
ఈ కార్యక్రమానికి ఏ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్, కోటి వంటి ప్రముఖులు జ్యూరీ చైర్‌పర్సన్స్‌గా వ్యవహరించడం విశేషం.
గామా అవార్డ్స్ ద్వారా కొత్త టాలెంట్‌కు గుర్తింపు లభించడమే కాకుండా, టాలీవుడ్ స్థాయి అంతర్జాతీయంగా మరింత పెరుగుతోందనడానికి ఈ వేడుక ఒక సూచనగా నిలిచింది.

## మళ్లీ వైరల్ అవుతున్న అదితి రావు వివాదాస్పద వ్యాఖ్యలు



సోషల్ మీడియాలో ఎప్పుడు ఎలాంటి వీడియోలు వైరల్ అవుతాయో ఊహించడం కష్టం. కొన్ని సార్లు సెలబ్రిటీలు చిన్న విషయాన్ని గురించి మాట్లాడినా ఆ వ్యాఖ్యలు వైరల్ అవుతాయి. ఎలాంటి వివాదం లేకున్నా కూడా కొన్ని సార్లు ఆ వ్యాఖ్యలను వివాదాస్పదం చేసే విధంగా వైరల్ అవుతాయి. ఎంతో మంది హీరోలు, హీరోయిన్స్ పొరపాటున అన్న మాటలు వైరల్ అయ్యాయి. కొన్ని సార్లు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిన సందర్భం కూడా వస్తుంది. ఎంతో మంది హీరోలు హీరోయిన్స్ సోషల్ మీడియా ద్వారా ఏదో ఒక వ్యాఖ్య కారణంగా వైరల్ కావడం అనేది మనం చూస్తూనే ఉంటాం. అయితే వారు చేసిన వ్యాఖ్యలు నెలలు దాటిన తర్వాత వైరల్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు అదితి రావు హైదరి విషయంలో ఇలాగే జరుగుతోంది. మర్డర్ 3 ప్రమోషన్‌లో.. 2013లో వచ్చిన మర్డర్ 3 సినిమా సమయంలో అదితి రావు హైదరి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు ఆ వ్యాఖ్యలు ఎందుకు వెలుగులోకి వచ్చాయి అని ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పట్లో సోషల్ మీడియా ఈ స్థాయిలో లేదని చెప్పాలి. అందుకే అప్పుడు అదితి చేసిన వ్యాఖ్యల ఇంపాక్ట్ ఎక్కువ లేదు. కానీ ఇప్పుడు మాత్రం ఆ వ్యాఖ్యలను చాలా మంది సీరియస్‌గా తీసుకుంటున్నారు. కొందరు ఆ వ్యాఖ్యలపై సానుకూలంగా స్పందిస్తూ ఉంటే, కొందరు మాత్రం అదితి యొక్క అహంకారపు వ్యాఖ్యలు అంటూ విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి చాలా రకాలుగా అదితి రావు హైదరి వ్యాఖ్యలను ట్రోల్ చేసిన వారు ఉన్నారు.

## అనుష్క ఒక్క పోస్ట్.. అటెన్షన్ వచ్చేసింది..!



ఘాటి సినిమా పూర్తి చేసిన అనుష్క ఆ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొనట్లేదన్న డిజప్పాయింట్ ఫ్యాన్స్ లో ఉంది. అనుష్క బయటకు రాకపోవడానికి ఒకటి కాదు చాలా రీజన్స్ ఉన్నాయని తెలుస్తుంది. ముఖ్యంగా సినిమా ప్రమోషన్స్ కోసం వస్తే అసలేమాత్రం సంబంధం లేని విషయాల గురించి ఆమెను ఇబ్బంది పెడుతున్నారు. అంతేకాదు సినిమాల గ్యాప్ కి రీజన్, ఆమె లుక్స్ పై కామెంట్ ఇలా ప్రతి ఒక్కటి అనుష్క కు చాలా డిస్ కంఫర్ట్ ఫీలింగ్ తెప్పిస్తాయని తెలుస్తుంది. అందుకే అనుష్క సినిమా కోసం ఎంత కష్టమైన పడతా ఎన్ని రోజులైనా షూటింగ్ చేస్తా కానీ ప్రమోషన్స్ మాత్రం నా వల్ల కాదనేస్తుంది. ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని.. క్రిష్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఘాటి సినిమా సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం అనుష్క రాలేదని అందరు అనుకుంటున్న ఇలాంటి టైం లో అనుష్క తన సోషల్ మీడియా ద్వారా ఒక స్పెషల్ వీడియో పోస్ట్ చేసింది. ఏ.ఐ తో చేసిన ఒక వీడియో అనుష్క దాకా వెళ్లింది. ఘాటి వస్తుంది అందరు అలర్ట్ అవ్వండంటూ అనుష్క ఫ్యాన్స్ దాన్ని రూపొందించారు. ఐతే దాన్ని అనుష్క తనని మళ్లీ నవ్వేలా చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో ఆ వీడియో పోస్ట్ చేసింది. ఈ వారం ఓటీటీలో సందడి చేయబోయే సినిమాలు, సిరీస్లు! సో ఘాటి కోసం అనుష్క అలా ఒక పోస్ట్ పెట్టింది. ఐతే అనుష్క ఘాటి ప్రమోషన్స్ లో భాగంగా రానాతో ఒక ఆడియో చాట్ చేసింది. రానాతో సినిమాకు సంబందించిన విషయాలు పంచుకుంది. ఐతే వీడియో రూపంలో కాదు అది కేవలం ఆడియో ద్వారానే. ప్రస్తుతం అది కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## రామ్ గోపాల్ వర్మ ఒక సైతాన్: జగపతిబాబు



తెలుగు సినీ పరిశ్రమలోని ఇద్దరు సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగా ఒకే వేదికపై సందడి చేశారు. విలక్షణ నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోకు వీరిద్దరూ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకరిని 'డెవిల్', మరొకరిని 'యానిమల్' అంటూ జగపతి బాబు చేసిన వ్యాఖ్యలు ఈ షోపై అంచనాలను పెంచుతున్నాయి.షోలోకి రామ్ గోపాల్ వర్మను ఆహ్వానిస్తూ, "అందరికీ ఆయన ఆర్జీవీ అయితే, నాకు మాత్రం సైతాన్" అంటూ జగపతి బాబు పరిచయం చేయడం అందరినీ ఆకట్టుకుంది. దీనికి వర్మ నవ్వుతూ స్పందించారు. "ప్రేక్షకుల కోసం ఎప్పుడు సినిమా తీస్తారు?" అని జగపతి బాబు ప్రశ్నించగా, "నా జీవితంలో నేను నేర్చుకున్నది ఒక్కటే.. ఏం చెప్పినా ఎవరూ వినరు" అంటూ ఆర్జీవీ తనదైన శైలిలో సమాధానమిచ్చారు.
ఆ తర్వాత షోలోకి సందీప్ రెడ్డి వంగాను ఆహ్వానించిన జగపతి బాబు, ఆయనకు బహుమతిగా ఒక వోడ్కా బాటిల్‌ను అందించారు. ఇది చూసిన ఆర్జీవీ, "నాకెందుకు ఇవ్వలేదు? సందీప్ పెద్ద డైరెక్టర్... నేను కాదు అని ఇవ్వలేదా?" అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. దీనిపై జగపతి బాబు స్పందిస్తూ, "మీ ఇద్దరినీ చూస్తుంటే ఒక డెవిల్, ఒక యానిమల్‌ను ఒకే ఫ్రేమ్‌లో చూస్తున్నట్లు ఉంది" అని అనడంతో నవ్వులు పూశాయి.సంభాషణ మధ్యలో, "మనం ఇద్దరం క్లాస్‌మేట్స్ అయితే ఎలా ఉంటుంది?" అని సందీప్ రెడ్డి అడగ్గా, "అలా అయితే మనలో ఎవరో ఒకరు అమ్మాయిగా పుట్టాలి" అని ఆర్జీవీ వెంటనే కౌంటర్ ఇచ్చారు. ఇలా ఆద్యంతం ఫన్నీగా, ఆసక్తికరంగా సాగిన ఈ ప్రోమో, పూర్తి ఎపిసోడ్‌పై ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది. త్వరలోనే ఈ పూర్తి ఎపిసోడ్ ప్రసారం కానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613